


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 115 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 1 సెప్టెంబర్ 2025 | వెల : 4/-




## కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా
- రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతున్నారా..?

# చర్చను తప్పుదోవ పట్టించొద్దు



సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?

ఏ విచారణ కావాలో తేల్చుకోండి

హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్

'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది

వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు

హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి - మిగతా3లో

## చర్చలన్నీ అప్పుడే..

- కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 'కాళేశ్వరం రిపోర్టుపై సాయంత్రం చర్చ జరుగుతుంది
- కాళేశ్వరం కమిషన్ రిపోర్టును హౌస్‌లో ఫ్లోర్ లీడర్లకు హార్డ్ కాపీ ఇచ్చాం
- మెంబర్స్ అందరికీ సాఫ్ట్ కాపీనే ఇచ్చాం
- సభలో సాయంత్రం చర్చ ఉంటుంది
- ఎంత ఆలస్యం అయినా ఈ రోజు సభలో కాళేశ్వరంపై సంపూర్ణ చర్చ జరుగుతుంది.

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరుగుతోంది. పంచాయతీరాజ్, మున్సిపల్ బిల్లుల సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మరోవైపు.. కాళేశ్వరం రిపోర్టుపై ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు చర్చ జరుగుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'కాళేశ్వరం రిపోర్టుపై - మిగతా3లో





## భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా..!

- ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి.
- తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం.
- మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్

## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది
- ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం
- ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు - మిగతా3లో



## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'

- జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- చిన్న చిన్న పనులు కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను
- కానీ వీధికక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను.

## హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారు
- భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారు
- ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసింది



హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట్-3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి. ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా - మిగతా3లో



## డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి

- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- భారత్-చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయం
- ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉంది
- ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు..
- గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులు

# చెన్నూర్ ఎస్బీఐలో భారీ బంగారం,నగదు దుర్వినియోగం




**44 మంది నిందితులు అరెస్ట్..**
**15.237 కిలోల బంగారు నగలు,**
**రూ 1,61,730 నగదు స్వాధీనం..**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,ఆగస్టు31(సూర్యరేఖ)**చెన్నూర్ ఎస్బీఐ బ్యాంకులో భారీ స్థాయిలో బంగారం,నగదు దుర్వినియోగం జరిగిన కేసును రామగుండం పోలీస్ కమిషనరేట్ చాకచక్యంగా ఛేదించింది. అరెస్టయిన నిందితులు మొత్తంగా 44 (ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు),15.237 కిలోల బంగారు నగలు రూ.1,61,730 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు.2025 ఆగస్టు 23న బంగారం, నగదు దుర్వినియోగం జరిగిందని ఎస్బీఐ చెన్నూర్ బ్యాంకు రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆయన ఫిర్యాదు మేరకు బ్యాంకులోని 402 గోల్డ్ లోన్ ఖాతాల నుండి మొత్తం 25.17 కిలోల బంగారం (రూ.12.61 కోట్లు విలువ), రూ.1.10 కోట్లు నగదు అక్రమంగా దుర్వినియో గం చేయబడ్డాయి. ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ఏసీపీ జైపూర్ వెంకటేశ్వర్‌కు కేసును అప్పగించారు. దర్యాప్తులో క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో అనుమానాస్పద డిపాజిట్లు బయటపడ్డాయి.నరిగె రవీందర్ (క్యాషియర్) ఆన్‌లైన్ క్రికెట్ పందెంలో నష్టపోయి, నష్టాన్ని తీర్చుకోవడానికి మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కుమ్మక్కై బంగారం, నగదు దుర్వినియోగానికి పాల్పడ్డాడు.మేనేజర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చి కరెన్సీ చెస్ట్‌ను తెరవడానికి సహకరించాడు. ఈ నిందితులు బంగారాన్ని ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో తాకట్టు పెట్టి డబ్బు తెచ్చుకొని తమ ఖాతాల్లో వేసుకున్నారు.10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 44 మందిపై142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు. అదేవిధంగా రవీందర్ తన భార్య,బంధువుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి రూ.1.58 కోట్లు విత్‌డ్రా చేసుకున్నాడు. ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు సహా మొత్తం 44 మంది అరెస్టయ్యారు. ఈ కేసులో ఎస్ బి ఎఫ్ సిఇండెల్ మనీ,గోదావరి అర్బన్,ముత్తూట్ మినీ,ఐఐఎఫ్ఎల్ కంపెనీల నుండి 15.23 కిలోల బంగారు నగలు రికవరీ అయ్యాయి. ఇంకా మిగిలిన బంగారం మణప్పురం,ముత్తూట్ ఫైనాన్స్ సంస్థల నుండి రికవరీ చేయబడవలసి ఉంది.ఈ కేసు ఛేదనలో పాల్గొన్న ఉన్నతాధికారులు, ఇన్స్పెక్టర్లు సీఐలు ఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు పలు ప్రయోజనాలతో పాటు అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం

**అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ కృషి ఫలితం..**
**బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి**



**మంచిర్యాల,ఆగస్టు31(సూర్యరేఖ)** అఖిల భారతీయ కధాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ దీర్ఘకాలికమైన దేశ వ్యాప్త బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా,కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ప్రధాన నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జాతీయ నాయకులు,బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ శ్రీకొత్తకాపు లక్ష్మారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్( ఏబీకేఎంఎస్ బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ...జూలై 31,2025న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో,చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల కు అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం లభించిందని తెలిపినారు.ఈ సందర్భంగా కోల్ ఇండియా బోర్డు తీసుకున్న ముఖ్య నిర్ణయాలను వెల్లడించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగా హన,కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా కింది బీమా పథకాలలో నమోదు చేయడా నికి చర్యలు,ప్రధాని జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై),ప్రధాని సురక్ష బీమా యోజన (పీఎంఎస్బివై),ఇండియా పోస్ట్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్(ఐపిఏఐ),నివాస గృహ సౌకర్యం కోసం క్వార్టర్స్, మూడు సంవత్సరాల లోపు కాంట్రాక్టు కార్మికుల కోసం అవసరమైతే శిబిరాలు నిర్మించడానికి స్థలాన్ని సంస్థలు అందజేస్తాయని, మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాంట్రాక్టులకు మిగులు క్వార్టర్లను కో-టెర్మినస్ ప్రాతిపదికన (కాంట్రాక్ట్ కాలవ్యవధి వరకు)లీజుపై ఇవ్వడానికి అనుమతి, నామమాత్రపు అద్దె,కాషన్ డిపాజిట్ ఆధారంగా,సాధ్యమైన చోట ప్రస్తుత క్వార్టర్లను కాంట్రాక్టర్ల కార్మికులకు గృహ సౌకర్యంగా విని యోగించు కోవడానికి అవకాశం.విద్యా సౌకర్యం కోసం సీసీఎల్ అనుబంధ సంస్థల సంస్థలలో కనీసం ఒక సంవత్సరం పాటు పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు ( సీఎంపిఎఫ్/ ఈపీఎఫ్ ఖాతా ద్వారా నిర్ధారించబడుతుంది) కంపెనీ నిధులతో నడిచే పాఠశాలల్లో,రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలతో సమానంగా సబ్సిడీ రేట్లకు ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తూ,ట్రిబుల్ ఐటీ,ఎన్ఐటి ప్రభుత్వ వైద్య/ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు/ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందే కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు ట్యూషన్ ఫీజులో 50% వరకు ఆర్థిక సహాయం అందించవచ్చని అటువంటి విద్యార్థులను అభినం దించడం కూడా పరిగణనలోకి తీసుకోబడు తుంది.ఇట్టి వివరాల ప్రకారం విద్యా సౌకర్యం అందించబడుతుందని తెలిపారు.వైద్య సౌకర్యం కోసం కంపెనీ ఆసుపత్రులు/ డిస్పెన్సరీలలో, కాంట్రాక్టు వ్యవధితో పాటు కాంట్రాక్టర్ కార్మికుల జీవిత భాగస్వామి,18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు ఓపిడి వైద్య సౌకర్యాలు విస్తరించబడతాయని తెలిపారు.అలాగే ఇతర సౌకర్యాలైన సిఏఎల్ యొక్క అవగాహన ఒప్పం దం ప్రకారం సాధారణ బ్యాంకు జీతం ఖాతా నుండి కార్పొరేట్ జీతం ప్యాకేజీ పథకానికి మార్చ డం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కాంట్రాక్టర్ల కార్మికులలో అవగాహన కల్పించి,అందరికీ కవరే జ్ ఉండేలా విస్తరించాలన్నారు.కాంట్రాక్టర్ కార్మికు ల పిల్లలు పోటీ పరీక్షలలో మెరుగ్గా రాణించడానికి మెరుగైన కెరీర్ ఎంపికలను ఎంచుకోవడానికి సహాయపడటానికి సిఎస్ఆర్ కింద ట్యుటోరియల్ తరగతులను ఏర్పాటు చేయాలని,కాంట్రాక్టర్ల కార్మి కులకు, కుటుంబ సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై సరైన శిక్షణ అందించాలని తద్వారా వారు డబ్బును సరిగ్గా ఉపయోగించడం,భవిష్యత్తు కోసం పొదుపు చేయడం నేర్చుకుంటారని అన్నారు. కాంట్రాక్టర్ల కార్మికులకు మద్యపానం జూదం విచక్షణారహితంగా రుణాలు తీసుకోవడం వంటి అలవాట్లకు పాల్పడటం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి కాలానుగుణంగా అవగాహన కల్పించాల న్నారు. కాంట్రాక్టర్ల కార్మికులు వ్యక్తుల సమిష్టి శ్రేయస్సు,ఆర్థిక అవసరాల కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాల న్నారు.కుటుంబం సమగ్ర వృద్ధి కోసం, కాంట్రాక్టర్ కార్మికుల జీవిత భాగస్వాముల విద్యా స్థాయిని పెంచే ప్రయత్నాలు సిఎస్ఆర్ కింద జరగాలన్నారు.కాంట్రాక్టర్ల కార్మికులపై ఆధారపడి న వారి నైపుణ్యాభివృద్ధికి సిఎస్ఆర్ కానీ ఇతరత్రా చర్యలు చేపట్టాలన్నారు. వృత్తిపరమైన ఆరోగ్య ప్రమాదాలకు వ్యతిరేకంగా సకాలంలో జోక్యం చేసుకోవడానికి కాంట్రాక్టర్ల కార్మికులు వారి కుటుంబ సభ్యుల కోసం కంపెనీ వైద్యులు త్రైమా సిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే సౌకర్యం కల్పించాలన్నారు. వంట కోసం బొగ్గును మండిం చడం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి కాంట్రాక్టర్ కార్మికుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని,వారిని ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించలన్నారు. ఎన్సీఎల్‌లో చేసినట్లుగా కాంట్రాక్టర్ల కార్మికుల కోసం సంవర్ధన్ అని పిలు వబడే వార్షిక క్రీడా ఉత్సవాన్ని ఇతర అనుబంధ సంస్థలలో కూడా ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయాలను సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పక్షాన డిమాండ్ చేశారు.

## హిమ సాయి అపార్ట్మెంట్లో రూ.5.55 లక్షలు పలికిన గణేష్ లడ్డు..



**రాజేంద్రనగర్,ఆగస్టు 31(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడలో గల పొట్టపస్ హిమసాయి శ్రీను దం అపార్ట్మెంట్లో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద జరిగిన లడ్డూ వేలంలో ఐదు లక్షల 50 వేల రూపాయలు పలికింది. అపార్ట్మెంట్ వాసి బబ్లు ఈ లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్నాడు.శ్రీవినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అపార్ట్మెంట్ ఆవరణలో ప్రతిష్టించిన విగ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఆదివారం ఐదో రోజు శ్రీవిఘ్నేశ్వరుడి పూజలు ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు.

## హనుమాన్ యూత్ అసోసియేషన్ మండపంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రత్యేక పూజలు.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** కార్వాన్ భంజావాడి ప్రాంతంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ 1982 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా నిర్వహించిన పూజ కార్యక్రమాలలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వరద ముంపును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించక పోవడం సిగ్గు చేటు..

**ముంపు బాధితులను ఆదుకుని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి..**
**సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడెంకి చందు**



**మంచిర్యాల,ఆగస్టు31(సూర్యరేఖ)** ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా జిల్లాలోని చెన్నూర్,కోటపల్లి,వేమనపల్లి భీమరం,జైపూర్ ప్రాంతాలలో తీవ్రమైన నష్టం జరిగిందని,వరద ముంపును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించక పోవడం సిగ్గు చేటని,ముంపు బాధితులను ఆదుకుని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడెంకి చందు డిమాండ్ చేశారు.ఆదివారం ముంపు ప్రాంతాలను సంధించిన అనంతరం వారు మాట్లాడుతూ...ప్రాణహిత, గోదావరి ఉధృతి మూలంగా జిల్లాలోని పలు మండలాల్లో పత్తి,వరి చెన్ల పంటలు ధ్వంసం కావడం జరిగిందని,అదేవిధంగా రోడ్లు,కల్వర్టులు,రోడ్ డ్యాంలు ధ్వంసమై ప్రజా రవాణాసౌకర్యాలు దెబ్బతిన్నదని,ఎక్కడికక్కడ పారిశుద్ధ్య సమస్య ఏర్పడి విష జ్వరాలు విజృంభిస్తు ప్రజల అనారోగ్యాల పాలౌతున్నరన్నారు.వీటిపైన తక్షణమే ప్రభుత్వం,అధికారులు తగు చర్యలు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని,వరద ముంపులో తీవ్రంగా నష్టం జరిగినా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించక పోవడం సిగ్గు చేటు అని అన్నారు.పత్తి,వరి పంటలకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని,మిగితా పంటలకు ఎకరానికి రూ.30వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పది రోజులకు పైగా నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నష్టాన్ని పూడ్చడానికి ప్రభుత్వం,అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సింది పోయి కంటి తుడుపు చర్యలతో కాలం వెళ్లదీస్తున్నారని దీని మూలంగా ఈ మండలాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తక్షణమే ప్రభుత్వం, అధికారుల స్పందించి తగు చర్యలు చేపట్టాలని,రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని,విష జ్వారాలను అరికట్టాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, బోడెంకి చందు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సామల ఉమారాణి జిల్లా కమిటీ సభ్యురాలు, ఏరియా నాయకులు నాగజ్యోతి,రేణుక రమాదేవి, సత్యం,పాయిరాల రాములు,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి పార్టీ మండల నాయకులు





**కొల్చారం,ఆగస్టు31(సూర్యరేఖ)** ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు,అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడి నందుకు నిరసనగా మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పంతులు హరీష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్,బిజెపి మండల ఉపాధ్యక్షులు రవిగౌడ్,బిజెపి జిల్లా నాయకులు పాల్వంచ రాజేందర్ గౌడ,బిజెపి చిన్న ఘన్పూర్ బూత్ అధ్యక్షులు మహేశ్,రాంపూర్ బూతు అధ్యక్షుడు కృష్ణ,బూతు అధ్యక్షులు సంతోష్ కుమార్,భారతీయ జనతా యువమోర్చా నాయకులు అరుణ్ గౌడ, మహేష్ యాదవ,బిజెపి మండల నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,వెంకటాపూర్ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరకాలనీ గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం..



**రామయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)**రామాయంపేట వెంకటేశ్వరకాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు దామోదర్ రావు,మోహన్ రెడ్డి,పూసల మహేష్, యాదగిరి,బల్ల భూమేష్, పొలాస ఆంజనేయులు ఎక్సైజ్ ఎస్సై విజయ సిద్ధార్థ రమేష్ కాలనీవాసుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసనపల్లి మల్లేశం మద్దెల సత్యం ఆర్. వై న్యూస్ ప్రొప్రైటర్ రామారావు యాదగిరి, బొంతల సత్యనారాయణ బల్ల యాదగిరి తుజాల శ్రీనివాస్ గౌడ్,కిష్టయ్య వెంకట్లు హాజరయ్యారు

## అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ



**మందమర్రి,ఆగస్టు31(సూర్యరేఖ)**అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ...జాతీయత భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించామన్నారు.కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండేందుకు ఈ పతాక ఆవిష్కరణ దోహదపడుతుందన్నారు. ప్రతినెల చివరి ఆదివారం జాతీయ పతాక ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఆలం శంకర్,యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి యాదవ్, మైనార్టీ టౌన్ అధ్యక్షులు జమీల్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుకూర్,కాంగ్రెస్ నాయకులు బండి శంకర్ గౌడ్, విజయ్,వీరన్న,రాయబారపు కిరణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులకు చితంగా మందులను అందజేయాలి



**మంచిర్యాల,ఆగస్టు 31(సూర్యరేఖ)** తల సేమియా సికిల్ సెల్ వ్యాదిగ్రస్తులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మందులు అందించాలని తెలిసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో తల సేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు పన్నెండు వేల మంది ఉన్నారని,ఈ వ్యాధి జన్యు పరంగా వంశపారం పర్యంగా వచ్చే వ్యాధి దీర్ఘకాలికంగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యాధిగ్రస్తులు జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుందని హైడ్రా క్యూరియా సోడామింట్, పెంటేడ్స్,వంటి టాబ్లెట్లు ప్రభుత్వం ఉచితంగా అందించాలనీ కోరారు. నార్మల్ మందులను ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అదేవిధంగా తల సేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులందరికీ ఉచితంగా మందులు అందించాలని కోరారు. ప్రాణాంతకమైన తల సేమియా వ్యాధి ఆదివాసి గిరిజన జిల్లాలలో ఎక్కువగా ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని ప్రతి జిల్లా హాస్పిటల్,పీహెచ్సీలో మందులను అందుబాటులో ఉంచి ఆశా వర్కర్ల ద్వారా గ్రామాలలో ఉన్న సికిల్ సెల్ వ్యాధి గ్రస్తులకు అందజేయాలన్నారు.

## అక్కన్నపేట సగర యువజన సంఘం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం





**రామాయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** అక్కన్నపేట గ్రామంలో సగర గణేష్ యువజన సంఘం వద్ద రామాయంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి సహకరించిన రాజ్ సెట్ మరియు మా వినాయకునికి సహకరించిన కాట్రియల్ మాజీ ఉపసర్పంచ్ కొత్త రాజేందర్ గుప్తా,బోడ శ్రీకాంత్ (బబ్లు)మా సగర గణేష్ యువజన సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పాపం ప్రమీల ఆచూకీ ఎక్కడ పాయే..




**కొల్చారం,ఆగస్టు31(సూర్యరేఖ)** గత వారం రోజుల క్రితం కొల్చారం మండలంలోని తుక్కాపూర్ శివారు మంజీర నదిలో కాల కృత్యాలు తీర్చుకోవ డానికి వెళ్లి గల్లంతైన మహిళ టేక్మాల్ ప్రమీల (58) ఇప్పటివరకు ఆచూకీ దొరకలేదు. ఆది వారం ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వేణు నేతృత్వంలో మంజీరానదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలను కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి,మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,కొల్చారం ఎస్సై మొహమ్మద్ మొయినుద్దీన్,లు పరిశీలించారు.

**-బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి..**

మంజీర నదిలో గత వారం రోజుల క్రితం గల్లంతయిన టేక్మాల్ ప్రమీల కుటుంబ సభ్యులను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆదివారం సాయంత్రం తుక్కాపూర్ గ్రామానికి వెళ్లి టేక్మాల్ ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పరంగా ప్రమీల కోసం గాలింపు చర్యలు ముమ్మరమయ్యేలా చూడనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్,తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు..

**రాహుల్ గాంధీ సమక్షంలో మహిళను అవమానించారని ఆరోపణ..**

**రామాయంపేటలో బీజేపీ నాయకుల నిరసన**



**రామాయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** బీహార్ ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ సమక్షంలోనే ఈ దారుణ వ్యాఖ్యలు వెలువడినందుకు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనకు నిరసనగా రామాయంపేట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు.పట్టణ బీజేపీ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ..."కాంగ్రెస్ నాయకులు సభ మర్యాదలు సాంప్రదాయాలు పాటించకుండా భారతీయ మహిళలపై అవమానకర పదజాలంతో మాట్లాడుతున్నారు.దేశ ప్రధాని తల్లిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ" అని అన్నారు.వెంటనే కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని,రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,జిల్లా నాయకులు శంకర్ గౌడ్,వెలుముల రమేష్,ఎల్లం,నాగరాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం ప్రసాద్ గౌడ్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ దిలీప్, ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్,మర్కు వెంకటేశం, భరత్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు లావణ్య,బాసం అనిల్ కటిక కార్తీక్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో యువజ్యోతి ఫుట్‌బాల్ అకాడమీ వినూత్న గణపతి నిమజ్జనం..

**మోటార్ సైకిల్ పై వినాయకుడు**





**రామాయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని యువజ్యోతి ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం శనివారం విశేషంగా జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా ప్రతీ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతిని నిర్మించి పూజలు నిర్వహించి నవరాత్రులలో భజన కార్యక్రమాలు కొనసాగించడం ప్రత్యేకతగా మారింది.ఈ సంవత్సరం కూడా ఐదు రోజుల పాటు భజన పూజా కార్యక్రమాలు నిర్వహించి,చివరి రోజైన శనివారం సాయంత్రం గణపతి నిమజ్జనం చేశారు.ప్రత్యేకంగా టీవీఎస్ బైక్‌పై గణపతిని కూర్చోబెట్టి ఊరేగింపుగా తీసుకువెళ్లడం ఆకట్టుకుంది. హాస్టల్ విద్యార్థులు, ఫుట్‌బాల్ క్రీడాకారులు,యువజ్యోతి సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలసముద్రం వద్దకు చేరుకునే వరకు భక్తులు గణపతి భజనలు పాడుతూ,"గణేష్ జై జై" నినాదాలతో ఊరేగింపును కొనసాగించారు. అనంతరం నరసింహస్వామి గుట్ట వెనుక ఉన్న బాలసముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఫుట్‌బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మట్టి గణపతిని ప్రతిష్టించి,భజన పూజా కార్యక్రమాలతో పర్యావరణానికి మేలు చేస్తూ పండుగను జరుపుకుంటున్నాం" అన్నారు.

## సెప్టెంబర్ 5న మహారాజ్ పేట్ గ్రామానికి రానున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



**శంకర్‌పల్లి,ఆగస్టు31(సూర్యరేఖ)** సెప్టెంబర్ 5వ తేదీన శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట్ గ్రామంలో గరుడ యూత్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రానున్నారని అధ్యక్షుడు గడ్డం తరుణ్ బోస్ తెలిపారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.గణేష్ ని పూజకు తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే తెలిపినట్టు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ముకుందం తదితరులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా విఘ్నేశ్వరుడి పూజలు





పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్,నేతాజీ నగర్ బాబుల్ రెడ్డి నగర్ మార్కండేయనగర్,పరిసర ప్రాంతాల్లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.

# క్రీడల్లో రాణించి భవిష్యత్తు బంగారు మాయం చేసుకోండి




బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**మందమర్రి, ఆగస్టు 31, (సూర్యరేఖ)** విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని తద్వారా భవిష్యత్తు బంగారు మాయం చేసుకోవాలని, క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ విద్యార్థులకు సూచించారు.పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఆదివారం రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు,కరాటే పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి చదువులో రాణిస్తూనే క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు.క్రీడలతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై దృష్టి సారించి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. అనంతరం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీ లలో పెండ్యాల శ్రీకృతి, కె శాన్విత్ వర్మ,ఎం.అద్విక్, వి.తరుణ్ తేజ్ సమన్విత విశ్వాని వర్షిత్ సాయి ప్రథమ స్థానం సాధించగా ద్వితీయ స్థానంలో కార్తికేయ విహాన్శ్రీవర్ధన్ అన్విత్ శశికాంత్ తృతీయ స్థానంలో లక్ష్మీనరసింహ,నవీన్ తేజ విశ్వతేజ రెస్వాంత్ వర్మ, హర్షిత్,విజేతలుగా నిలిచిన వీరికి బెల్లంపల్లి ఎసిపి బహుమతులు,మెంటోలను ప్రధాన చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్.రాజశేఖర్ పోటీల ఆర్గనైజర్ కె.రవీందర్ గ్రాండ్ మాస్టర్ కంటేష్, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ,కోచ్ జెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** నాచారం డివిజన్ లోని శాంతి గార్డెన్స్ ఏబిసిడి బ్లాక్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాచారం డివిజన్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని కోరడమైనది. ఈ కార్యక్రమంలో లక్ష్మి రజని లావణ్య అన్నపూర్ణ రామ సృజనా అశ్విని చందనా అనిల్ తిరుమలేష్ బాబు లక్ష్మణ్,రమేష్,నికిల్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాలను ప్రకటింప చేయడంలో విఫలమైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు




**మందమర్రి,ఆగస్టు31(సూర్యరేఖ)** ఎన్నికలు లేని కోల్ ఇండియాలో ఈ నెల పిఎల్ఆర్ దీపావళి బోనస్ పై చర్చ జరగనున్నదని,ఎన్నికలు జరిగినా సింగరేణిలో మాత్రం లాభాల ప్రకటనే లేదని, గుర్తింపు సంఘాలు లాభాలను నిర్దిష్టమైన సమయానికి ప్రకటింపచేసేలా ఒప్పందం చేయడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ విమర్శించారు. ఆదివారం మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యంతో పలు సమస్యలపై మాట్లాడామని గొప్పలు చెప్తున్న గుర్తింపు,ప్రాతినిధ్య సంఘం నాయకులు యాజమాన్యం చేత గత ఆర్థిక సంవత్సరం గడిచి 5 నెలల గడిచినా లాభాలను ఎప్పటి వరకు ప్రకటింపచేస్తారో ఎందుకు కార్మికులకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు.క్యాడర్ స్కీం ప్రమోషన్లు సెప్టెంబర్ 1 నుండి ఇప్పిస్తున్నామని, గొప్పలు చెబుతున్న గుర్తింపు సంఘం నాయకులు క్యాడర్ స్కీమ్ లు మార్చడానికి వేస్తామన్న కమిటీ గురించి,ఎన్-1 ప్లేడేల గురించి ఎందుకు మాట్లాడడం లేదని,సెప్టెంబరు ఒకటి నుండి యాక్టింగ్ ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా వాటిపై ఎందుకు స్పందించడం లేదని,గనులపై ఇప్పటివరకు ప్యానల్ లిస్టులు వేయలేదన్నారు.ఎన్నికల్లో గెలిచి సంవత్సరంన్నర గడిచిన మేనిఫెస్టోలో పెట్టిన పది లక్షల వడ్డీ లేని రుణాన్ని 20లక్షలకు పెంచుతానన్న హామీ,క్లరికల్ సిబ్బందికి కంప్యూటర్ అలవెన్స్ పెంపుదల, తెలంగాణ ఇంక్రిమెంట్లు బేసిక్లో కలుపడానికి, సిహెచ్పి లలో డస్ట్ అలవెన్స్ పెంచదానికి మీ కృషి ఇంతవరకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనిశెట్టి సురేష్ నామాని,సురేష్, శరణ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 43 వ డివిజన్ లో వినాయక మండపాన్ని సందర్శించిన సింగరేణి ఎస్ఓటూ జి.ఎం డానియల్

డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలి..
డివిజన్లో ఘనంగా అన్నదాన కార్యక్రమం..



**రామగుండం,ఆగస్టు 31(సూర్యరేఖ)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత 33వ డివిజన్ (43వ డివిజన్)లో గణేష్ యువ మిత్ర మండలి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్న వినాయక మండపానికి ఆదివారం సింగరేణి ఆర్జీ వన్ ఎం.వి.టి.సి మెనేజర్ మరియు ఎస్ ఓ టూ జి.ఎం.డానియల్ మండపం వద్ద వినాయక విగ్రహానికి నమస్కరించి కొబ్బరి కాయ కొట్టి డివిజన్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆ దేవుడి దీవెనలు ఉండాలని కోరడం జరిగింది, నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారికి సూచించారు. అనంతరం విగ్రహ దాత మేదరి శ్రీనివాస్ ప్రేమలత ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని,ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్,ఏఐటియుసి యువ నేత గోడిశల నరేష్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ తో పాటు విగ్రహ దాత మేదరి ప్రేమలత శ్రీనివాస్,అదే విధంగా గణేష్ యువ మిత్ర మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ పెద్దమనుషులు పెర్క శ్రీనివాస్,తలపల్లి రవి, బంగారు రాజయ్య,సింగం శ్రీనివాస్ వడ్లకొండ ఆకాష్, అభి,బొడ్డు రమేష్,వేణు,మరెళ్ల రాజశేఖర్,గడ్డం శ్రీనివాస్ మల్లికార్జున్,కల్వల సతీష్,గణేష్,వడ్లకొండ సతీష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న పుట్ట దంపతులు..



**మంథని,ఆగస్టు 31(సూర్యరేఖ)** మంథని మున్సిపల్ పరిధిలోని సావిత్రీబాయి పూలే కాలనీలో నెలకొల్పిన గణనాథుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆదిదేవుడికి పూజలు చేశారు.అనంతరం ఉత్సవ కమిటి నిర్వాహకులు, స్థానిక మహిళలు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పుట్ట దంపతులు తెలిపారు.

## మామిడి సంపత్ కి రూ.5వేలు ఆర్థిక సహాయం..



**గోదావరిఖని,ఆగస్టు31(సూర్యరేఖ)** హనుమాన్ నగర్ కు చెందిన మామిడి సంపత్ బైక్ ఆక్సిడెంట్ లో తీవ్రగాలై అస్పత్రిలో చికిత్సకి అప్పు చేసి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చుచేశారు. సంపత్ కి భార్య,ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇప్పుడు ఇంకా చికిత్స చేయాలి ప్రతి నెల మందులకి రూ.10 వేలు ఖర్చు అవుతాయి.దీనికి తోడు భార్యకి కూడా అనారోగ్య సమస్యలు ఉన్నాయి.దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది.విషయం తెలుసుకున్న నీడ సంస్థ స్పందించి రూ.5వేలను గ్రూప్ నుండి ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ సందర్బంగా గ్రూప్ సభ్యులు దాసరి రఘు మాట్లాడుతూ...ప్రతినెలా నీడ సంస్థలో 100 రూపాయల గ్రూప్ ద్వారా జమ చేసిన డబ్బులో నుండి రూ.5వేలు ఇవ్వడం జరిగినది. ఇంకా సభ్యులు నీడలో చేరి మరింత ఎక్కువ మందికి సహాయం చేయవచ్చని తెలిపారు.సంపత్ కుటుంనికి అందరు సహాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి రఘు,నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు బెల్లంపల్లిలో బీజేపీ ఆగ్రహం








**నాంపల్లికి బయలుదేరిన నేతల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు..**
**కాంగ్రెస్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించేందుకు పిలుపు..**
**బిజెపి నాయకురాలు,న్యాయవాది నల్లుల సంగీత ఆగ్రహం..**

**బెల్లంపల్లి,ఆగస్టు31(సూర్యరేఖ)** ప్రధాని నరేంద్రమోడి తల్లిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అవమానకర వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపాయి.ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు పిలుపు మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు నాంపల్లి రాష్ట్ర కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది.అయితే, నాంపల్లిలో నిరసనలో పాల్గొనేందుకు బెల్లంపల్లి నుండి బయలుదేరిన బీజేపీ నాయకులను పోలీసులు ముందుగానే అరెస్టు చేశారు.దీంతో స్థానికంగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఈ పరిణామంపై బీజేపీ నాయకురాలు,న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ..."మోడి తల్లిపై కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కావు,వాటిని ఖండించేందుకు శాంతియుత నిరసనకు బయలుదేరిన మమ్మల్ని ముందుగానే అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం..బీజేపీ కార్యకర్తల ఉత్సాహాన్ని ఎవరూ అణచలేరు"అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృత నిరసనలకు సిద్ధమవుతున్నాయని స్పష్టంచేశారు.

## అసైన్డ్ భూములపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టాలి..

**అసైన్డ్ భూసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు**



**నిజాంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** అసైన్డ్ భూసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఏబిఎస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరంగల్ లో జరిగిన రైతు గర్జన మహాసభలో రాహుల్ గాంధీ సమక్షంలో జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల మీద ఉన్న ఆంక్షలు ఎత్తివేసి పూర్తి హక్కులు ఇస్తామని అసైన్డ్ రైతులకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాల కాలం దగ్గరికి వస్తున్న అసైన్డ్ రైతులకు పూర్తి హక్కులు ఇస్తామని ఊరిస్తున్నారు.తప్ప ఒక స్పష్టమైన విధానం కానీ,ఆచరణ కానీ పరిష్కారం కానీ చూపడం లేదని బైండ్ల నందు పేర్కొన్నారు. అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు ఎప్పుడు కల్పిస్తారో అని రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలో లేనప్పుడు అసైన్డ్ భూసమితి (ఏబిఎస్) ఇట్టి విషయాన్ని నేటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిందని ఆయన స్వయంగా స్పష్టం చేశారు.ఏబిఎస్ 2019 నుండి నిర్విరామంగా అసైన్డ్ రైతులకు అట్టి భూముల మీద శాశ్వత హక్కులు ఇవ్వాలని పోరాటం చేస్తుందన్నారు.అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు కల్పించే విషయమై ప్రతీపక్షాలు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో లేవనేత్తలనీ ఆయన సూచించారు.మంత్రి సీతక్క చోరువ చూపాలని అసైన్డ్ రైతులకు న్యాయం చేయాలనీ ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలనిఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో తాజా మాజీ సర్పంచ్ అనిల్ కుమార్,రాంపురం దయాకర్,సోమన్న,మైపాల్, కుమ్మరి సిద్ధరాములు సోమన్న కిష్టయ్య జనగామ రాజేందర్,జనగామ స్వామి నర్సింలు గోపర్ రాజయ్య,గోపరి పెంటయ్య గాండ్ల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరు సూపర్ ఎమ్మెల్యే కె.వి.ఆర్.



**కామారెడ్డి,ఆగస్టు31(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరదల్లో సహాయక చర్యలు మమూరం చేసి ప్రజల కోసం వేరయింబవళ్లు కష్టపడిన అధికారులను కామారెడ్డి శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం 10 గంటల నుంచి అధికార యంత్రాంగం మొత్తం వరద ప్రాంతాల్లో ఉందని,ఇరిగేషన్ అధికారులు చెరువుల వద్ద పంచాయతీ ఆర్అండ్ బి అధికారులు రోడ్లపై మున్సిపల్ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు పాల్గొన్నారు.కలెక్టర్,ఎస్పి,ఏఎస్పి కూడా వరదల్లో సహాయ సహకారాలు చేశారని గుర్తు చేశారు. వరద బీభత్సానికి కామారెడ్డి నియోజకవర్గం తీవ్రంగా నష్టపోయిందని ఆర్అండ్ బి 14 పనులకు టెంపర్వరిగా ఒక్కకోటి 79 లక్షలు శాశ్వత పనులకు రూ.12 కోట్లు పంచాయతీ రాజ్ శాఖ కోటి టెంపర్వరి రూ.5 కోట్ల శాశ్వత పనులకు ఇరిగేషన్ శాఖకు కోటి టెంపర్ వారికి ఐదు కోట్లు శాశ్వత పనులకు కామారెడ్డి మున్సిపాలిటీ రూ.30 కోట్లు నిధులు అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోడీ తల్లిపైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దాహన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ అధ్యక్షులు డి.శ్రీకాంత్ రావు, గోల్కొండ డివిజన్ అధ్యక్షులు గంప సతీష్ కుమార్, ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజకీయాల్లోకి ఏలాంటి సంభంధం లేని భారతదేశ ప్రధానిగా నరేంద్రమోదీ తల్లిని ప్రస్తావించి,అనుచిత వ్యాఖ్యలు చేయడం నీచమైన రాజకీయ దురుదేశం,అక్కసుతోనే రాహుల్ గాంధీ,అయన సహచరులు మాట్లాడం గోచరిస్తుందన్నారు. భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారని,ఎలాంటి విరామం లేకుండా దేశాన్నిఅత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా నిలిచి ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారనే కడుపు మంట అన్నారు.దేశ ప్రజలకు మంచి చేయడం కాంగ్రెస్ జీర్ణించుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్ సింగ్,అర్పన్,భాస్కర్, శ్రీకాంత్,శ్రవణ్,శకుంతల,మిన్ను,నితీష్,రాంచం దర్,వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన గణనాథుడు




**నిజాంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కౌండిన్య బాలల వినాయక సంఘం మూడవ వార్షికోత్సవంలో భాగంగా గణనాథుకి 5 రోజులపాటు భక్తులచే విశిష్ట పూజలు అందుకున్న గణనాథుడుని ఆదివారం భజన సంకీర్తనలు ఆటపాటలతో స్థానిక మల్కా చెరువులో నిమజ్జనం చేశారు.ఆ విఘ్నేశ్వరుని కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య బాలల వినాయక సంఘం చిన్నారులు నవదీప్ గౌడ్ నిహాల్ గౌడ్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలు హౌస్ అరెస్ట్..




**కామారెడ్డి,ఆగస్టు31(సూర్యరేఖ)** ఆదివారం ఉదయం 11 గంటలకు గాంధీభవన్ వద్ద ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి మద్దతుగా ధర్నా నిర్వహిస్తున్న టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతారావు పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ ను కామారెడ్డిలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.ఉదయం 5 గంటలకు ఇంటికి వచ్చి అరెస్టు చేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాత జ్ఞానేశ్వరి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ కుర్రోళ్ళు భాగమేనని ఆమె అన్నారు.అరెస్టులతో భయపడమని ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలుస్తామని ఆమె అన్నారు.

## మన్ కీ బాత్ లో పాల్గొన్న బీజేపీ నాయకులు..



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్ ను అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ కృష్ణానగర్ కాలనీలో బూత్ నంబర్ 239లో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం ఇంట్లో మన్ కీ బాత్ చూశారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక కీలక అంశాలు చర్చించినట్లు వివరించారు.కొన్నిచోట్ల ఇల్లు శిథిలమైతే మరికొన్ని చోట్ల పొలాలు మునిగిపోయాయి.చాలా కుటుంబాలు విధ్వంసానికి గురయ్యాయి.నీటి వేగానికి వంతెనలు రోడ్లు కొట్టుకుపోయాయి.ఎంతోమంది ప్రజల జీవితాలు ఆపదలో చిక్కుకుపోయాయి.ఈ సంఘటనలు ప్రతి భారతీయులను బాధపెట్టాయి.తమ ప్రియమైన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న వారి దుఃఖం మన అందరిదీ అయింది.ఎక్కడైతే ఆపద వచ్చిందో అక్కడ ప్రజలను రక్షించడానికి మన ఎన్డీఆర్ఎఫ్,ఎస్ డిఆర్ఎఫ్ బృందాలు తక్కిన రక్షణ దళాల వారందరూ కూడా రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం పనిచేశారు.జవాన్ లు సాంకేతిక సహాయాన్ని కూడా తీసుకున్నారు.థర్మల్ కెమెరాలు లైవ్ డిటెక్టర్లు స్లిప్పర్ డాగ్ లు ఇంకా డ్రోన్ సర్వేయర్స్ వంటి అనేక ఆధునిక వనరుల సహాయంతో సహాయక చర్యలు ముమ్మరం చేయడానికి తగినంత ప్రయత్నం జరిగింది.ఈ ప్రయత్నంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా సహాయక సామాగ్రిని అందించారు. క్షత్రగాత్రులకు హెలికాప్టర్ ద్వారా సహాయం చేశారు.స్థానిక ప్రజలు సామాజిక కార్యకర్తలు డాక్టర్లు ప్రభుత్వ యంత్రాంగం అందరూ కూడా తాము ఈ విపత్తు సమయంలో చేయగలిగినంత సహాయం చేశారు.ఈ విపత్కర సమయంలో మానవత్వానికి పెద్ద పీట వేసిన ప్రతి భారతీయ పౌరుడికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని మోడీ అన్నారన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్,రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కోకన్వీనర్,శక్తి కేంద్రం ప్రముఖ్ సాబాద విజయ్ కుమార్,బూత్ అధ్యక్షులు బీట్కూరి సతీష్,సులిగే శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం..



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యాలయ వినాయక నిమజ్జనంలో రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు.రాష్ట్ర కార్యాలయంలో ఉన్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విగ్రహ నిమజ్జన కార్యక్రమం సంపూర్ణంగా శుభకార్యమై,పర్యావరణహితంగా,శాంతి,సౌభాగ్యం,సకల సాఫల్యాలు కలగాలని భగవంతుని తెలంగాణలో విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మనాజీపేట్ రమేష్,లక్ష్మణ్,పోలీస్ సిబ్బంది,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపం దేశభక్తిని చాటిచెబుతోంది





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ శివబాగ్ ప్రాంతంలోని గాయత్రీనగర్ లో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్,జాయింట్ పోలీస్ కమిషనర్ జోయెల్ డేవిస్,డిసిపి వెస్ట్ జోన్ చంద్రమోహన్,లు మండపాన్ని సందర్శించి వినాయకునికి పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజా సింగ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపం దేశభక్తిని చాటిచెబుతోందన్నారు. మండపంలోపల అస్త్ర శస్త్రాలతో ఇరు వైపులా యుద్ధ ట్యాంకుల మధ్య వినాయకుడు దర్శనమిస్తున్నాడని,మండపం బయట గగనతలంలో యుద్ధ విమానాలు,ఆకాష్ క్షిపణులు,ఎస్-400 రక్షణ శ్రేణి కవచం ఆకట్టుకుంటున్నాయన్నారు. భారత దేశ శక్తిని ప్రతిబింబించేలా సముద్రంలో పెద్ద యుద్ధనౌక స్వాగతం పలుకుతోందని,కశ్మీర్ మంచుకొండల్లో భారత సైన్యం రక్షణ మధ్య అమర్నాథ్ శివలింగాన్ని దర్శనం చేసుకోవచ్చన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దివంగత దేవర కరుణాకర్ రెండు దశాబ్దాల క్రితమే దేశభక్తి,ఆధ్యాత్మిక చింతనతో కూడిన వినాయక మండపాలను ఏర్పాటు ప్రారంభించారని,ఆయన మరణాంతరం కుమారుడు దేవర వంశీ రాజకీయంగాను, ఆధ్యాత్మికంగా ఆ పరంపరను కొనసాగిస్తున్నారని కొనియాడారు. గత సంవత్సరం నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువును ప్రాధాన్యతను వివరిస్తూ గ్రంథాలయ గణపతిని ప్రతిష్ఠించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏర్పాటైన 'ఆపరేషన్ సిందూర్ గణపతి'ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భారీగా బారులు తీరుతున్నారు.

# రైతులకు వంట నష్టం ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి





**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్రశాఖ డిమాండ్.**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం కురవడంతో జిల్లాలోని అనేక గ్రామాలలో పెద్ద మొత్తంలో పంట నష్టం,ఆస్తి నష్టం జరిగిన ప్రాంతాలను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుల బృందం కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూరు మండలంలో అంతంపల్లి రామేశ్వరపల్లి,లక్ష్మీదేవి పల్లి గ్రామాలలో పర్యటించి పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,దేవర శ్రీనివాస్,లు జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ...రైతులకు వంట నష్టంను ఎకరాకు 50 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని,భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేద అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకమును ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయినారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కామారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతుల వారిగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ,నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వము నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్ర.కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి కార్యదర్శి నిరంజన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి గంగారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్ ప్ర.కార్యదర్శి రవీందర్రావు మండల పార్టీ అధ్యక్షులు రమేష్ కిషన్,నాయకులు జైపాల్ రెడ్డి,వి.రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాజు,రవీందర్ రెడ్డి డి.గంగారెడ్ డి.పి.రాజయ్య,జై.లింగారెడ్డి, ఎస్. సుధాకర్ రెడ్ ఎస్.సంపత్ రెడ్ డి.తిరుమలేష్ సాయిరెడ్డి నరేందర్ రెడ్డి,మల్లారెడ్డి విద్యాసాగర్ రెడ్డి,భూపతి వెంకటరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు విఘ్నాలు తొలగి సుఖ,సంతోషాలతో ఉండాలి

**మిత్ర కృష్ణ**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ లోని కాలనీ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుడి పూజా కార్యక్రమాలల్లో ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ),సీనియర్ నాయకులు రాములు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...వినాయక చవితి ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి సుఖ,సంతోషాలతో ఉండాలని కోరారు. వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజులపాటు మండపాల్లో అత్యంత భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ విషయంలో ప్రమాదాలు చోటుచేసుకుండా భక్తులు,నిర్వాహకులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని,నగరంలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పోలీస్ లు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆయన ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యాది పహిల్వాన్ అస్సోసియేషన్ నాయకులు అనిల్ చారీ



నర్సిహ్మారెడ్డి రాజు శ్రీకాంత్,గున్నల రంగా రెడ్డి రాకేష్ మహేష్, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం..

**హైదరాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా లో వివిధ మరమ్మత్తుల నిమిత్తం అంతరాయం ఉంటుందని జలమండలి అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. జలమండలి చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్- 3,పంపింగ్ మెయిన్ కి సంబంధించి 1400 ఎంఎం డయా పైప్‌లైన్‌పైన పి.వి.ఎన్.ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే,రాజేంద్రనగర్ వద్ద భారీ నీటి లీకేజీని అరికట్టడానికి గానూ, అత్తాపూర్ మూసీ వంతెన వద్ద ఉన్న 300 ఎంఎం డయా గల స్కవర్ వాల్వ్ ఎక్స్‌టెన్షన్ పైప్‌లో లీకేజీ పనులు అలాగే మైలార్ దేవ్ పల్లి ఫేజ్- పంప్ హౌస్‌లో పనిచేయని వాల్వ్‌లను మార్చడం వంటి మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. ఈ పనులు సోమవారం 1వతేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి 2వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల వరకు మొత్తం 20 గంటల పాటు ఈ పనులు కొనసాగుతాయి. కాబట్టి ఈ 20 గంటల వరకు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ -3 రింగ్ మెయిన్ -1కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు..**

ఓ అండ్ ఎమ్ డివిజన్ నం.3-షేక్‌పేట్ రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాలు..ఓ అండ్ ఎమ్ డివిజన్ నం.6- జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్ ప్రశాసన్‌నగర్, తట్టిఖానా రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాలు.ఓఅండ్ఎమ్ డివిజన్ నం. 15 -గచ్చిబౌలి,మాధాపూర్,అయ్యప్ప సొసైటీ,కావూరి హిల్స్ రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాలు. నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

## దేశ ప్రధాని నరేంద్రమోదీకి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి..

**జగదీష్ కుమార్**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై,వారి మాతృ మూర్తిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ వ్యక్తి గత విమర్శలు చేసిన కారణంగా భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీష్ కుమార్ మాట్లాడుతూ. దేశ ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారని,దీనికి అయన బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ బీజేపీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కట్ల అశోక్,బీజేవైఎం గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ హీరా సింగ్,డిస్ట్రిక్ట్ కన్సిల్ సభ్యులు గంజి రగునాథ్,డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు సిరాందాస్ గోపాల్, డివిజన్ ప్ర.కార్యదర్శి కర్ణకోటి బాలకృష్ణ,డివిజన్ ఉపాధ్యక్షులు మోర్ వెంకటేష్,చంద్రకాంత్,చందుసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాగయత్తు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ రోజు వినాయక నిమజ్జనం..

**లడ్డు వేలం పాటలో రూ.1.17 లక్షలకు లడ్డును దక్కించుకున్న సినీ నిర్మాత హీరో పంజల జైహింద్ గౌడ్**



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** హెచ్ఎండిఏ అవుట్ నందు నూతనంగా ఏర్పడిన ఉప్పల్ భగయత్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం ఆదివారం నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయడం జరిగింది. ఈ వేలంపాట పోటీలో సినీ నిర్మాత హీరో నవ సంఘర్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ రూ.1.17 లక్షలకు పాడి లడ్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఉప్పల్ బాగయత్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈగ సంతోష్ ముదిరాజ్,బొమ్మల సుధాకర్,ట్రెజరర్ మరిపడగా రమాకాంత్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ ఆకుల చంద్రమోహన్,జాయింట్ సెక్రెటరీ కల్చరల్ సెక్రెటరీ చిర్ర సుమన్ శర్మ,ప్రధాన సలహాదారులు షామీర్పేట వినోద్ రెడ్డి,కమిటీ సభ్యులు కాలనీవాసులు,వినాయక భక్త బృందం, తదితరులు పాల్గొన్నారు,

# బాయిజమ్మ గణేష్ మండపం వద్ద మహా అన్నదానం





**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి,ఆగస్టు31(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి,ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కాగా ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు.ప్రతీ నవరాత్రుల్లో మహా అన్నదానం ఈ సందర్భంగా బాయిజమ్మ సాయిసేవాట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి,లు మాట్లాడుతూ...తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే నవరాత్రి ఉత్సవాలలో ఒకరోజు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి,బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,బీఆర్ఎస్ నాయకులు,కాంపెల్లి కవిత రాజం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రొడ్డ శారద, కాంగ్రెస్ నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు రామగిరి మహేష్,గద్దల కుమార్, కడపక శంకర్,మహేందర్,మాల సంఘం రాష్ట్ర నాయకులు కుంభాల రాజేష్,ఇతర పట్టణ ప్రముఖ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే బెల్లంపల్లి రైల్వే ఏఎస్పై మోహన్ రాథోడ్,టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్,రైల్వే అధికారులు సిబ్బంది బీసీ సంఘం నాయకులు కొదిరిపాక సత్యనారాయణ సేవకులు,భక్తులు, రాజకీయ ప్రముఖులు,బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

**అన్నదానం చేద్దాం రండి..**

ట్రస్ట్ ద్వారా"ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి,లు పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్ తెలిపారు.ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.బాయిజమ్మ సాయిసేవాట్రస్ట్ ద్వారా అన్నదానం,సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975,9949041595,నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# హైడ్రా తరహా చర్యలు తీసుకోవాలి కామారెడ్డి ప్రజలు



**కామారెడ్డి,ఆగస్టు31(సూర్యరేఖ)** అక్రమంగా నిర్మించిన భవన నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ప్రజలు కోరుతున్నారు.అధికారం అండ ఉంది కదా అని అడ్డగోలుగా నాళాలు,చెరువులు,షికాం భూములు కబ్జాలు చేసి ఎదేచ్ఛగా రియల్ వ్యాపారులు ఏర్పాటు చేస్తున్న వెంచర్లు,కడుతున్న కట్టడాలను అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.కాసుల కక్కుర్తికి ఆశపడి నిబంధనలకు విరుద్ధంగా కడుతున్న నిర్మాణాలకు సైతం పరిమిషన్లు ఇస్తుండటంతో కబ్జాలు అక్రమానాలు అధికారికమై పోతున్నాయి. ఎక్కడ ఏం ఉందో.! నాలా ఎక్కడున్నాయో.! శిఖం భూములు అక్రమాలు ఎక్కడ జరిగాయి.భవన నిర్మాణాలు జరిగేది శిఖం భూముల్లోన..?ప్రభుత్వ భూముల్లోన.? ప్రైవేటు భూముల్లోన.? అనే విషయాలను క్రాస్ చేసుకోకుండా అవగాహన లేక కొందరు ఇల్లు కొనేస్తున్నారు. కాగితాల్లో నైతే అంతా సవ్యంగానే ఉందన్న నమ్మకంతో అపార్ట్మెంట్లో ఫ్లాట్లు బుక్ చేసుకుని డబ్బులు కూడా చెల్లిస్తున్నారు.అంతా సాఫీగానే ఉందనుకొని ఎంచక్కా కాపురం ఉంటున్నారు. తీరా ఇలాంటి విపత్తులు జరిగితే తప్ప అసలు విషయం బోధ పడటం లేదు.ఈ ఘటనలో అమాయకులు బలవుతున్నారే తప్ప రియల్ వ్యాపారులు,బిల్డర్లు బలి అవ్వడం లేదు. అధికారులను అడిగే నాథుడే లేదు.అక్రమణాల స్థలంలో నిబంధనలకు వీరుద్దంగా పరిమిషన్లు ఇచ్చిందే వారైనా వారిపై ఎలాంటి చర్యలు ఉండవు.ఎందుకంటే వారికి అధికార పార్టీ నేతలు అండదండలు పుష్కలంగా ఉంటాయని విమర్శలు ఉన్నాయి.ముంపులో సర్వం కోల్పోయిన వ్యక్తులకు లక్షల విలువైన వస్తువులను వరదలు చిక్కుకొని ప్రాణాపాయంతో బిక్కుబిక్కుమంటూ గడిపిన క్షణాలకు ఏ విలువ కట్టి నష్టాన్ని పూడ్చగలరని బాధితులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.వేళల్లో మొక్కుబడి సాయం చేసి చేతులు దులుపుకునే సర్కారు ఇలాంటి ముంపుకు కారణాలేంటో విచారణ చేపట్టాలని,నాళాలు చెరువులు,అక్రమాల విషయంలో ఆయా ప్రదేశాలు అక్రమంగా నిర్మించిన భవన నిర్మాణాలపై ప్రభుత్వం హైడ్రా తరహా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ప్రజలు కోరుతున్నారు

## రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి..

**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** దేశ ప్రధాని నరేంద్రమోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర వివాదాస్పదమైంది.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని అయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పై వై.శ్రీధర్ విరుచుకపడ్డారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ,ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇందుకు గానూ మోదీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మోదీ తల్లి చాలా పేద కుటుంబంలో తన జీవితాన్ని గడిపారు.తన పిల్లలను అత్యున్నత విలువలతో పెంచారు.అలాంటి మనిషిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు.దీన్ని దేశ ప్రజలు ఎప్పటికీ సహించరు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అత్యంత దిగజారాయి.కాంగ్రెస్ పార్టీ దాని పాత స్వభావాన్ని,సంస్కృతిని తిరిగి తీసుకొచ్చింది.దేశ రాజకీయాల్లో విషం నింపుతోంది' అంటూ వై.శ్రీధర్ మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రాహుల్ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని,దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని వై.శ్రీధర్అన్నారు.రాహుల్ చేసింది 'ఓటర్ అధికార యాత్ర' కాదని,ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు చేస్తున్న 'చొరబాటుదారుల రక్షణ యాత్ర' అని ఆయన దుయ్యబట్టారు.రాహుల్ గాంధీ కుటుంబం విదేశాలకు తొత్తులుగా ప్రవర్తిస్తుందని ఎద్దేవా చేశారు.అబద్దాలతో గద్దెనెక్కాలని రాహుల్ గాంధీ చూస్తున్నాడని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీది ఇటాలియన్ పరిపాలన అని విమర్శించారు.

## రామంతపూర్ డివిజన్ లో పలు గణనాథులను దర్శించుకున్న రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రామంతపూర్ డివిజన్ లోని ఇందిరానగర్, రాజేంద్రనగర్, భరత్నగర్ కాలనీ,శ్రీరామకాలనీ, సింధూర్ కాలనీ,కెసిఆర్ కాలనీ శారదనగర్,లలో పలు గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆవిఘ్నేశ్వరుడి ఆశీస్సుల తో రామంతపూర్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు,సుఖ సంతోషాలతో వారు వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల కమిటీ నిర్వాహ సభ్యులు శైలేందర్, బొడ్డుపల్లి ఆనంద్,శ్యామ్,దయాకర్,ప్రశాంత్ టోనీ.నవీన్ కుమార్.నాయం,బిజెపి నాయకులు తమ్మలి రవి,దర్శనాల సుధాకర్,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పలు గుల అంజయ్య పటేల్,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..

**ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్**



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపుమేరకు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బీహార్ లో దేశ ప్రధాని నరేంద్రమోడీ దివంగత మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యాలు చేసినందుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ...రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్,కోశాధికారి దువ్వల రమేష్, ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్,సీనియర్ నాయకులు మీసాల జంగయ్య చోలేటి బ్రహ్మచారి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఆడెపు రమేష్,ఆకుల రిషికేష్ గుండె పునీందర్,గురువయ్య,వెంకట్,జయరాం, నిశాంత్ అరుణ్ రవితేజ సాయి రాజు అభిరామ్, అనిల్ రాము స్వామి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్,చిలుకానగర్ డివిజన్లలో వినాయక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** ఉప్పల్,చిలకనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిలకనగర్ డివిజన్ హస్మత్ నగర్ వాల్మీకి సంఘం,చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో కురుమ సంఘం అధ్యక్షుడు గౌరిగ ఐలయ్య,చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ అమరేందర్,ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఉప్పల్ బాగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ పార్క్ స్థలంలో వోనర్స్ అసోసియేషన్,ఉప్పల్ బాగాయత్ ఆరంజ్ ఆర్థో అపార్టుమెంట్స్ లో,పంగ స్వరూప్ రెడ్డికాలనీ,భారత్ నగర్ గాజుల గౌరేష్ ఆధ్వర్యంలో,సంజన మాలతి అపార్ట్మెంట్స్,గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కావేరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ విలువైన సమాచారం





## మైలార్ దేవ్ పల్లి-2 విభాగ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** మన్ కి బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ దేశ ప్రజలకు విలువైన సమాచారాన్ని చేరవేస్తున్నారని మైలార్ దేవ్ పల్లి-2 విభాగ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని దుర్గానగర్‌లో మాజీ యువమోర్చా అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ యాదవ్ గృహంలో మైలార్ దేవ్ పల్లి-2 విభాగ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హాజరై పలు విషయాలపై చర్చించారు.ప్రధానంగా ఈ కార్యక్రమంలో 125వది కావడం విశేషమన్నారు. మన్ కీ బాత్‌లో ప్రధాని కీలక అంశాలపై మాట్లాడారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న వరదలు భూలనం కారణంగా కలిగిన నష్టంపై ప్రధాని మోదీ గాఢమైన విచారం వ్యక్తం చేశారని తెలిపారు అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు దేశంలో విధ్వంసం సృష్టించాయని అన్నారు.ఇళ్ళు ధ్వంసమయ్యాయి,పొలాలు నీట మునిగాయి మొత్తం కుటుంబాలు తుడిచిపెట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లు,పొలాలు నాశనం కావడం,కుటుంబాలు తుడిచిపెట్టుకుపోవడం వంతెనలు,రోడ్లు కొట్టుకుపోవడం వంటి సంఘటనలు ప్రతి భారతీయుడిని బాధపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారని తెలిపారు.దీంతో పాటు ఎన్డీఆర్ఎఫ్ ఎస్ఆర్డీఎఫ్,సైన్యం,స్థానిక స్వచ్ఛంద సేవకులు చేసిన రక్షణ,సహాయక చర్యలను అభినందించారు.కష్ట సమయంలోనూ ప్రజల ధైర్యసాహసాలను ప్రస్తావిస్తూ జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాలో తొలి డే-నైట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణ,డల్ సరస్సులో జరిగిన "ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్"లో యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రశంసించారు.రాబోయే పండుగల సందర్భంలో ప్రజలు"వోకల్ ఫర్ లోకల్" ఆత్మస్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని,ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక బలమైన అడుగు అవుతుందని పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో పాలుపంచుకున్న సైన్యం,స్థానిక ప్రజలు సామాజిక కార్యకర్తలు,వైద్యులు,ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని మోదీ అభినందించారు. హెలికాప్టర్ల ద్వారా సహాయ సామగ్రిని పంపిణీ చేయడం గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించడం వంటి పనులను ప్రశంసించారు.ఈ కష్టకాలంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేశారని కొనియాడారు.ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు ఆడికే రాజు,యు. ప్రభాకర్, డి.వేణు కుమార్ గూడూరి అంజి,కొండల రెడ్డి,జే.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి






వీఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**మణికొండ,ఆగస్టు31(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని వీఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.విఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ వారి ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపాన గల మున్సిపల్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓయుకాలనీ వారి సహకారంతో మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ప్రఖ్యాతిగాంచిన వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ జయశ్రీ రెడ్డి,కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీరాములు కడియాల,ఆర్థోపడిక్ డాక్టర్లు రవి తేజ,రవీష్ అజ్మీరా,న్యూరో డాక్టర్ శ్యామ్ కె.జైస్వాల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నిషీత్ వడ్డెబోయిన జనరల్ ఫిజియన్ డాక్టర్లు పిపి.రమ్యా,డాక్టర్ వీ.కృష్ణయ్యజీ ఫ్యామిలీ ఫిజియన్ డాక్టర్ నరసింహ రావు,డెంటల్ డాక్టర్ శ్రీకాంత్,సైకాలజిస్ట్ వినీల అన్నే ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్,ల పర్యవేక్షణలో కనివిని ఎరుగని రీతిలో ఇట్టి సదవకాశాన్ని దాదాపు వెయ్యికి పైగా ప్రజానీకం సద్వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ల సలహా మేరకు ఉచిత మందులతో పాటు సంబంధిత ఫైబ్రో స్కాన్,బాడీ మాస్ ఇండెక్స్ డయాబెటిక్ న్యూరో పతి,లిపిడ్ ప్రొఫైల్,టుడి ఎకో ఈసీజీ హెచ్. బిఏ.1. సి, విటమిన్ డి,చెక్కర,రక్త పరీక్ష,రక్త పోటు పరీక్షలు ఆదిగా ఉచిత సేవలను అందజేస్తూ,మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు.

# రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**కామారెడ్డి,ఆగస్టు31(సూర్యరేఖ)** పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులతో కలిసి కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం అంతంపల్లి రామేశ్వరపల్లి లక్ష్మీదేవి పల్లి గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. అనంతరం పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడారు.అనంతరం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.రైతులకు పంట నష్టంకు ఎకరాకు 50 వేల వరకు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీనాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన పసల్ బీమా పథకంను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ఆయన తెలిపారు.కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ...కామారెడ్డి జిల్లాలో రైతులకు మరియు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ శాఖ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతులు వారిగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అలాగే నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి,వాటి మీద గంగారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు,మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి రమేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి,వి.శ్రీనివాస్ రెడ్డి,జి.రాజు,పి.రవీందర్, గంగారెడ్డి పి రాజయ్య,లింగారెడ్డి,ఎస్.సుధాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి,తిరుమలేష్ సాయిరెడ్డి ఎం.నరేందర్ రెడ్డి,మల్లారెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,పున్న భూపతి, వెంకటరెడ్డి,ఎస్.రాజిరెడ్డితోపాటు రైతులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలు హాల్టింగ్ కు కృషి చేసిన ఎంపీ వంశీ చిత్రపటానికి క్షీరాభిషేకం..



**మందమర్రి,ఆగస్టు31(సూర్యరేఖ)** వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలుకు మంచిర్యాల కాగజ్ నగర్ రైల్వేస్టేషన్,లలో నిలిచేందుకు పార్లమెంట్లో గళం వినిపించి,రైల్వే అధికారులతో మాట్లాడి కృషి చేసిన పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.పట్టణంలోని బి1ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ నుండి నాగపూర్ కు నడిచే వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో నిలుపుదల కోసం గత కొన్ని నెలల నుండి పార్లమెంటు సమావేశాలలో ఎంపి వంశికృష్ణ గలం వినిపించారని, మంచిర్యాల జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని, రైల్వే అధికారులతో చర్చించి వందే భారత్ రైలు నిలుపుదలకు కృషి చేసి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత గడ్డం కుటుంబానికే దక్కుతుందని, పెద్దపల్లి పార్లమెంటు ప్రాంతంలో చరిత్ర రాయాలన్న తిరగరాయాలన్న గడ్డం ఫ్యామిలీకే సాధ్యమన్నారు. అనంతరం మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,చెన్నూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్,లు మాట్లాడుతూ...వంశీకృష్ణా ఎంపీగా గడిచిన 18 నెలల కాలంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రానున్న కాలంలో కూడా ఎంపీ వంశీతో వెన్నంటే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి హఫీజ్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు ఖలీల్,కలీల్,బండి శంకర్,మంకు రమేష్,ఎర్ర రాజు, తుంగపిండి విజయ్,వీరన్న,మహంత్ అర్జున్, మందమర్రి అధ్యక్షులు ఉదయ్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి, జనరల్ సెక్రటరీ బియ్యపు రవికిరణ్,మూడారపు శేఖర్,ధనుక్ రాజేష్,మహేష్,గణేష్,చోటు,సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీపీఠాధిపతి..

శ్రీపరిపూర్ణానంద స్వామి,జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద కొలువుదీరిన హోమ గుండాల వద్ద కాలనీవాసుల చేతుల మీదగా లక్ష్మీగణపతి హోమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం కాలనీవాసులు వినాయకునికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శ్రీపీఠాధిపతి శ్రీపరిపూర్ణానంద స్వామి, జొన్నవిత్తుల రామలింగేశ్వర స్వామి,ఐ ఫోకస్ గురువు వాసుదేవశర్మ తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోదరులు బండారి నీలంరెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మేకల అనల హనుమంత్ రెడ్డి,ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు గోనె అర్జున్ రెడ్డి,జెట్ట సుధాకర్,షామీర్పేట్ యాదిరెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి మేకల వెంకట్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,రామ్ రెడ్డి,మేకల శ్రీనివాస్ రెడ్డి భద్రారెడ్డి,అంజి రెడ్డి వేణుగోపాలశర్మ ప్రేమ్ సాగర్ రెడ్డి,నర్సింగరావు, రామకృష్ణ,వినోద్ రెడ్డి,శాంతినాథ్ మార్బుల్స్ కేశవ్ పటేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉప్పల్ భగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు..



**కొల్చారం,ఆగస్టు 31(సూర్యరేఖ)** కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఆదివారం హనుమాన్ టెంపుల్ లో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో అపర్ణ ఆంజనేయులు స్వప్న సిద్దప్ప, శ్రీశైల సంగమేశ్వర్ సువర్ణ చంద్రప్ప,కవిత శేఖర్, ఐదుగురు దంపతులు భక్తిశ్రద్దలతో వినాయకుడి పూజనిర్వహించడం జరిగింది ,ఇందులో పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధరావత్ పంతుల నాయక్**
**మందమర్రి ఏరియా నూతన కమిటీ నియామకం..**
**ఏరియా అధ్యక్షులుగా రాము నాయక్**




**మందమర్రి,ఆగస్టు31(సూర్యరేఖ)** సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ అన్నారు. సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం 7856/ 2001 సమీక్ష సమావేశం ఆదివారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించడం జరిగిందని బెల్లంపల్లి రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి భూక్య పరశురాం,లైజన్ అధికారి గుగులోత్ బాబు జాదవ్ తెలిపారు. ఈ సమావేశం లో మందమర్రి ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏరియా సివిల్ ఇంజనీర్ బానోత్ రామునాయక్, గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ దుప్ సింగ్, ఉపాధ్యక్షులుగా గుగులోత్ రాంబాబు రాజయ్య ప్రధాన కార్యదర్శిగా ధారావత్ తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా అశోక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్య ప్రవీణ్,కోశాధికారిగా బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా భూక్యా రవిని ఎన్నుకున్నారు. అలాగే మందమరి ఏరియా గనులు డిపార్ట్మెంట్ కమిటీల ను ఎన్నుకున్నారు. కాసిపేట-2 గని నుండి బోడ కాసిం అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీగా భూక్యా అజయ్,కాసిపేట 1 నుండి ఫిట్ సెక్రటరీగా బి.రాజ్ కుమార్ అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీగా బాలాజీ,కేకే 5 గని నుండి పిట్ సెక్రటరీగా ఆత్రం మారుతి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా గుగులోత్ రాజేష్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ మాట్లాడుతూ...ముందుగా ఎన్నుకోబడిన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏరియాలోని గిరిజన సింగరేణి ఉద్యోగులు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా ఏరియా కమిటీకి తెలియజేయాలని లేనిపక్షంలో సెంట్రల్ కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సింగరేణి గిరిజన ఉద్యోగులు సమిష్టిగా ఉండాలని దక్కవలసిన హక్కుల గురించి పోరాడాలని అన్నారు. కొంతమంది కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సెంట్రల్ కమిటీ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. ఏరియాలో క్వార్టర్లు, రోస్టర్ పాయింట్ ప్రకారం గిరిజన ఉద్యోగులకి దక్కవలసిన పదోన్నతుల,తదితర విషయాల గురించి మాట్లాడారు. అనంతరం నూతన కేంద్ర కమిటీ సభ్యులను,ఏరియా కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షులు తారాచంద్ బెల్లంపల్లి ప్రెసిడెంట్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాయారావు విశ్వేశ్వరరావుకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు





**రామయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని రాయిలాపురం గ్రామానికి చెందిన పాటల రచయిత,స్వరకర్త, గాయకుడు రాయారావు విశ్వేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. 2019 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం గురించి పాటలు రాయడం మరియు కంపోజ్ చేయడం ద్వారా అద్భుతమైన ఘనతను విశ్వేశ్వరరావు సాధించారు ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,లండన్ సంస్థ వారు అతని ప్రతిభను గుర్తించి ధ్రువీకరణ పత్రం అందించారు. స్నేహితుల రోజున ప్రతిఏటా స్వీయ రచనతో పాటు స్వరకల్పన చేసి ప్రతి పాటను తగిన వీడియో చేసి రాయ రావు విష్ణు యూట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తిగా ఈ రికార్డ్ ను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్,హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ ఆర్.వేణుగోపాలరావు చిత్రంలో ఉన్నారు. అయితే విశ్వేశ్వరరావుకు వండర్ బుక్ రికార్డులో చోటు దక్కడం పట్ల ప్రముఖ సీనియర్ జర్నలిస్టు దోర్బల బాలశేఖరశర్మ టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి శ్రీనివాస శర్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్




**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగలక్ష్మినగర్ కాలనీ, హెచ్ బి.కాలనీ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ,ఓల్డ్ మల్లాపూర్ ఎస్సీ బస్తీ, మర్రిగూడెం మల్లాపూర్ మెయిన్ రోడ్ ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ శేఖర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధల తో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని వివిధ కాలనీలలో గణేష్ మండపాలు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యకుడు కొమ్మగల్ల నవీన్,సినియర్ నాయకులు రాజిరెడ్డి, గందమల్ల గోపి,మోర నర్సింహారెడ్డి,రమేష్, సురేందర్ స్వామి శేఖర్ గుప్తా,వేణుగోపాల్,దయాగౌడ్,ఉదయ్ కిరణ్ రెడ్డి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని,కళావతి అసోసియే షన్ సభ్యులు, బిజెపి నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో అన్న దాన కార్యక్రమం


**అన్న దానం చేసిన శ్యామల గంగాధర్ కుటుంబ సభ్యులు**



**రాజేంద్రనగర్,ఆగస్టు 31(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని మండపంలో శనివారం సాయంత్రం యూత్ క్లబ్ సభ్యులు శ్యామల గంగాధర్,స్వప్న కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజలలో నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పీ. రవీందర్ (చిన్న),గంగాధర్ మాతృ మూర్తి శ్యామల లలిత,బావ లక్ష్మీ దాస్,అక్క సంధ్యారాణి,శ్యామల దామోదర్,అన్నపూర్ణల తో పాటు వారి సంతానం పాల్గొన్నారు.

## భారీ గణనాథుడు వద్ద అన్నదానం..




**నిజాంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)**మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీ రెండవ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం దాత వెల్దుర్తి బాలరాజు గౌడ్,సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం వినాయక చవితి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణనాథుని ప్రతిష్టించుకోవడం జరుగుతుందని ప్రతి సంవత్సరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆ విగ్నేశ్వరుని కృప ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో రాహుల్ గాంధీ దిష్టి దహనం





**మోడీ తల్లిపై వ్యాఖ్యలపై ఆగ్రహం..**

**బీజేపీ నేతల నిరసన..**

**రామయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తల్లిపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ రామాయంపేట మున్సిపాలిటీ మరియు మండల బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి,శంకర్ గౌడ్,లు మాట్లాడుతూ...ఒక ప్రధానమంత్రిని విమర్శించడం వేరే విషయం ఆయన తల్లిపై అసభ్య పదజాలంతో మాట్లాడటం పూర్తిగా నైతికం అన్నారు.రాహుల్ గాంధీ చేసిన వాక్యాలు ప్రజాస్వామ్య విలువలకు మచ్చలని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ఐ కమాండ్ వెంటనే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి,ఓబిసి కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,జిల్లా నాయకులు శంకర్ గౌడ్,వెలుముల రమేష్,ఎల్లం నాగరాజు,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం ప్రసాద్ గౌడ్,పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు ప్రవీణ్ దిలీప్, ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్ వెంకటేశం,భరత్ లక్ష్మణ్,సీనియర్ నాయకులు లావణ్య,బాసం అనిల్, కటిక కార్తీక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ తరపున బాధితులకు సాయం అందజేస్తాం

**ఎమ్మెల్సీ విజయశాంతి.**



**కామారెడ్డి,ఆగస్టు31(సూర్యరేఖ)** పార్టీ తరపున బాధితులకు సహాయం అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు విజయశాంతి,అద్దంకి దయాకర్ బల్మూరి వెంకట్ శంకర్,లు తెలిపారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరద ప్రభావిత పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వచ్చిన వారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిఆర్ కాలనీలో ఈ బృందం పర్యటించి బాధితులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన విజయశాంతి బాధితులు ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారని తెలిపారు.అక్కడ దృశ్యాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ తరపున బాధితులకు సహాయం అందిస్తామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధితులకు అండగా నిలుస్తారని ఆమె తెలిపారు.వరద బాధితులను ఆదుకునేందుకు సినీ పరిశ్రమ ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.అద్దంకి దయాకర్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి వరద రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.నష్టపరిహారం కోసం నివేదికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కేంద్రాన్ని పదివేల కోట్ల సహాయం అడిగామని ఆయన తెలిపారు.ప్రభావిత గ్రామాల్లో వరద కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితుల సమస్యలను సమీక్షించేందుకు ప్రత్యేక కమిటీని టీపీసీసీ అధ్యక్షుడు ఈ బృందాన్ని నియమించారు.స్థానిక నేతలతో కలిసి రైతులు ప్రజల నుంచి ఈ బృందం వివరాలు సమస్యలను తెలుసుకొని ఆ నివేదికను టిపిసిసికి సమర్పించనుంది.ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ నేతలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం కూడా ఏర్పడింది. పట్టణంలో వరద తగ్గిన ఇళ్లల్లో బురద తగ్గలేదు.ఎటు చూసినా వరదకు కొట్టుకుపోయిన సామాన్లు వాహనాలు దర్శనమిస్తున్నాయి.టీవీలు ఫ్రిజ్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వాడవడంతో ప్రజలు కన్నీటి పర్వతం అవుతున్నారు.ఎమ్మెల్సీల వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,రాష్ట్ర యువజన నాయకుడు షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్ అలీ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజుతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతన్నలు కోటి తిప్పలు





**తోపులాట మధ్య ఒకరికి రెండు బస్తాల యూరియా సరఫరా..**

**కొల్చారం,ఆగస్టు31(సూర్యరేఖ)** యూరియా ముందు కోసం రైతన్నలు కోటి తిప్పలు పడాల్సిన అవసరం వచ్చిందని,వివిధ గ్రామాల రైతన్నలు వారి ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా కొల్చారం మండలానికి యూరియా రాకపోవడం తో శనివారం రంగంపేటలో రైతులు రాస్తారోకో చేసిన విషయం తెలిసింది.ఈ నేపథ్యంలో ఆదివారం కొల్చారం మండలంలోని రంగంపేట సహకార సంఘం,కొల్చారం సహకార సంఘం దుంపలకుంట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలకు మూడు లారీల యూరియాను అధికారులు సరఫరా చేశారు.దీంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున రంగంపేట యెనగండ్ల,కొల్చారం రైతులు వేదికల వద్దకు వెళ్యారు.దీంతో కొద్దిసేపు యెనగండ్ల, రంగంపేట రైతు వేదికల వద్ద ఒకరి నొకరు తోసు కోవడంతో తోపులాట జరిగింది. దీంతో రంగంపేట్ రైతు వేదిక వద్దకు పోలీసులు చేరుకుని రైతులకు నచ్చజెప్పి వరుస క్రమంలో నిలబెట్టారు.




వరుస క్రమంలో వచ్చిన రైతులకు వ్యవసాయశాఖ అధికారులు టోకెన్ లు జారీ చేశారు.వ్యవసాయ అధికారులు ఇచ్చిన టోకెన్ల ఆధారంగా ఒక్కో రైతుకు రెండు బస్తాల యూ రియాను సహకార సంఘం సిబ్బంది. అగ్రోస్ రైతు సేవ కేంద్రం సిబ్బంది యూరియా పంపిణీ చేశారు.


## హిందూ సాంస్కృతిక వైభవం విశ్వవ్యాప్తి కావాల్సిన అవసరం ఉంది..

**జొన్నకుంటి మధుసూధన్**




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు31(సూర్యరేఖ)** భజన భారతి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దిల్సుఖ్ నగర్ జి.పుల్లారెడ్డి పాఠశాలలో జరిగిన 33వ రాష్ట్ర స్థాయి భజన పోటీల్లో కార్వాన్ ఉప్పర్బస్తీ బాలజనేయ భక్త సమాజంకు బాలుర విభాగంలో 3వ బహుమతి లభించింది.భజన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి,కార్యదర్శి ఆర్.శేషిధర్,లు పాల్గొని బహుమతులు అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర భజన భారతి కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అలనాటి హిందూ సాంస్కృతిక వైభవం,ధర్మనిరతి సాంప్రదాయాలు విశ్వవ్యాప్తి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పిన ఆయన,హైందవ సాంప్రదాయాలు సంస్కృతికి మరింత పేరు తెచ్చే విధంగా పనిచేస్తానని అన్నారు.

## ఘనంగా శ్రీశివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** శ్రీశివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గగన్‌పహాడ్ గణేష్ మండపంలో గణేష్ పూజలు అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శీలం తిరుపతి రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్య క్రమంలో శీలం వెంకట్ రెడ్డి,శీలం భూపాల్ రెడ్డి,శీలం సుధాకర్ రెడ్డి,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణపతి స్వామి ఆశీర్వాదాలు పొందారు.

## ప్రధాని మోడీ తల్లిని దూషించడం హేయం..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం రాహుల్ గాంధీకి తగదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు వెళ్తున్న క్రమంలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లిని వినలేనిలేటువంటి అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది కేవలం ప్రధానమంత్రిని అవమానించడం మాత్రమే కాదని భారతదేశం మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసభ్య దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు.రాహుల్ గాంధీ వెంటనే తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రాహుల్ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని,దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇందుకు గానూ మోదీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మోదీ తల్లి చాలా పేద కుటుంబంలో తన జీవితాన్ని గడిపారు.తన పిల్లలను అత్యున్నత విలువలతో పెంచారు.అలాంటి మనిషిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ఘనంగా గణనాధుని నవరాత్రులు







**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో గణనాధుని వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మండపాల వద్ద ఐదవ రోజు పూజలో భాగంగా ఆప్కో కాలనీ హనుమాన్ చౌరస్తా ప్రగతి కాలనీలోని ఎల్లమ్మ గుడి వద్ద పాండురంగ విట్టల దేవాలయం వద్ద మణికొండలోని మణికొండ పాలమూరు కురుమ సంఘం ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద,బృందావన్ కాలనీ వినాయకుని మండపం గరుడ యూత్ బొంద్రా యిక మహారాజా బాబుల్ రెడ్డినగర్ లో వినాయ కుని మండపం వద్ద ఆదర్శకాలనీ వినాయకుని మండపం వద్ద లక్ష్మీగూడలోని జాంబవంతుని యూత్ వినాయక మం డపం వద్ద,వినాయక్ నగర్ కూరగుట్ట గణేష్ మండపం వద్ద జరిగిన అన్నధాన కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లకాడి సూర్యం రాము యాదవ్,రాజు గంజి గుమ్మడి కుమార్ ఉప్పల్ శీను రాజేష్ యాదవ్ అశోక్ నామాల రాము సునీల్ బాలరాజు తిమ్మప్ప వెంకటేష్ నేత బిఆర్ సుమన్ చంద్రశేఖర్ అనిల్ కుమార్ నరేష్ యాదవ్ సంగిశెట్టి లక్ష్మణ్ ఏర్వ కుమార్,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రులు





**ఉప్పల్,ఆగస్టు31(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద కొలువుదీరిన హోమ గుండాల వద్ద కాలనీవాసుల చేతుల మీదగా లక్ష్మీగణపతి హోమ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు వినాయకునికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శ్రీపీఠాధిపతి శ్రీపరిపూర్ణానంద స్వామి వారు,జొన్నవిత్తుల రామలింగేశ్వర స్వామి వారు,అదేవిధంగా ఐఫోకస్ గురువుగారు వాసుదేవ శర్మ,ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోదరులు శ్రీబండారి నీలంరెడ్డి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మేకల అనల హనుమంత్ రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి,ఉప్పల్ వాసులు గోనె అర్జున్ రెడ్డి,జెట్ట సుధాకర్, షామీర్పేట్ యాదిరెడ్డి షామీర్పేట్ ధర్మారెడ్డి,మేకల వెంకట్ రెడ్డి వెంకటయ్యగౌడ్,రామ్ రెడ్డి,మేకల శ్రీనివాస్ రెడ్డి,భద్రారెడ్డి,అంజి రెడ్డి,వేణుగోపాల శర్మ,ప్రేమ్ సాగర్ రెడ్డి,నర్సింగరావు రామకృష్ణ, వినోద్ రెడ్డి శాంతినాథ్ మార్బుల్స్ కేశవ్ పటేల్ లు పాల్గొన్నారు.అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉప్పల్ భగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అసోసియేషన్ వారు నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షాలు పొందారు.

# ఘనంగా వినాయక ఉత్సవాలు



అన్నదాన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**రాజేంద్రనగర్,ఆగస్టు31(సూర్యరేఖ)** వినాయక ఉత్సవాల సందర్భంగా ఆదివారం అత్తాపూర్ డివిజన్లో అడుగడుగునా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. లక్ష్మీరాం హారన్ అపార్ట్మెంట్ వాసులు అత్తాపూర్ రింగ్ రోడ్డుపై మూసిని ఆనుకొని ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## చిన్న చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



**రామాయంపేట,ఆగస్టు31(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఆదివారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న చిన్న చెరువు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.గ్రామపంచాయతీ పరిధిలోని పన్యా తండా మార్గంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా కాట్రియాల హైస్కూల్ పునరావాస కేంద్రాన్ని కూడ పరిశీలించారు.పర్వతపూర్‌లోని పిఆర్ రోడ్డు గ్రామం నుండి గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా తెగిపోయిందని,స్థానిక ప్రజలు తెలుపగా ఈ విషయం తెలుసుకొని కిషన్ తండా నుండి ప్రత్యామ్నాయ రోడ్డు వేయాలని అధికారులను పేర్కొన్నారు.అలాగే రామాయంపేట మండలంలో ఉన్న రోడ్డు అంచనాలను సిద్ధం చేయాలని పిఆర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండల తహసిల్దార్ రజనీకుమారి,రెవేన్యూ అధికారులు గ్రామ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు..



**గోదావరిఖని,ఆగస్టు31(సూర్యరేఖ)**రాహుల్ గాంధీ సూచన మేరకు భారత దేశంలోనే ఎక్కడ లేనటువంటి బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా కృషిచేసి మంత్రివర్గ సహకారంతో అసెంబ్లీలో బిల్లును పాస్ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఫ్లోలీడర్ మహంకాళి స్వామి,బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ హాజరై బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...భారతదేశంలో గర్వించదగ్గ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారైనా బీసీల పట్ల ప్రేమతో బిసి పక్షపాతిగా ఈ బిల్లును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని వారు అన్నారు. తద్వారా ప్రవేట్ ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు అమలు అయ్యేలా కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతిపల్లి ఎల్లయ్య ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్,కొప్పుల శంకర్,ఉమా సాంబమూర్తి, గడ్డం శీను,దూళికట్ట సతీష్,బాబు మియా, మహమ్మద్,నజీముద్దీన్,గుంపుల తిరుపతి,చొప్పరి శ్రీనివాస్,హనుమ సత్యనారాయణ,మోహిత్ సన్నీ, అల్లి శంకర్,జనగామ శివ,చిలకల శీను,బుర్ల శీను, గజబిన్కర్ బాబు ఓదెలు గుమ్మడి రవి,కార్తీక్,కృష్ణ, శాంతి,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న పుట్ట దంపతులు..



**మంథని,ఆగస్టు 31(సూర్యరేఖ)** మంథని మున్సిపల్ పరిధిలోని సావిత్రీబాయి పూలే కాలనీలో నెలకొల్పిన గణనాథుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆదిదేవుడికి పూజలు చేశారు.అనంతరం ఉత్సవ కమిటి నిర్వాహకులు స్థానిక మహిళలు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పుట్ట దంపతులు తెలిపారు.

## నాకు అలాంటి ఉద్దేశం లేదు..!

## హీరోయిన్ అంజలికి క్షమాపణలు చెప్పిన హీరో పవన్ సింగ్..!

భోజ్‌పురి సూపర్ స్టార్ పవన్ సింగ్ ఎట్టకేలకు దిగివచ్చాడు. ఇటీవల లక్నోలో జరిగిన స్టేజ్ షోలో అసభ్యంగా హీరోయిన్ నడుమును తాకిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో పలువురు హీరో అనుచిత ప్రవర్తనపై సర్వత్రా మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన రెండురోజుల తర్వాత పవన్ సింగ్ మౌనం వీడాడు. హీరోయిన్ అంజలి రాఘవన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. నటుడి అనుచిత ప్రవర్తనతో మనస్తాపానికి గురైన హీరోయిన్ అంజలి భోజ్‌పురి పరిశ్రమను వీడుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్ట్‌లో పవన్ సింగ్ స్పందిస్తూ.. 'అంజలి జీ బిజీ షెడ్యూల్ కారణంగా నేను మీ లైవ్ చూడలేకపోయాను. ఈ విషయం నాకు తెలిసినప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. అందరం కళాకారులం కాబట్టి నాకు మీపై ఎలాంటి దురుద్దేశం లేదు. అయినప్పటికీ, నా ప్రవర్తతో మీరు బాధపడి ఉంటే దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను' అని పేర్కొన్నారు. అయితే, హీరో పవన్ సింగ్ అంతకు ముందుకు ఓ పోస్ట్ చేశాడు. చేతులు ముడుచుకుని నిలబడి ఉన్న తన చిత్రాన్ని షేర్ చేశాడు. పోస్ట్‌తో పాటు 'ఏక్ కహానీ హై- జిస్ తన్ లగే సో తన్, కోయి నా జానే పీర్ పరాయీ' అని కాప్షన్ పెట్టాడు. లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో 'సైయాన్ సేవా కరే' పాట ప్రమోషన్ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. 'సైయా సేవా కరే' పాట రిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజలి దగ్గరకు హీరో పవన్ సింగ్ వచ్చాడు. ఆమె అనుమతి లేకుండా ఆమె నడుమును తాకాడు. చీరపై ట్యాగ్ ఉందని, దాన్ని తీసేందుకు అలా చేశానని పవన్ చెప్పినట్లు వీడియోలో వినిపించింది. ఆ క్షణంలో అంజలి నవ్వినప్పటికీ, ఆమె ముఖంలో అసౌకర్యానికి గురైంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే, ఈ వ్యవహారంలో అంజలిని తప్పుపడుతూ పలువురు మీమ్స్ చేయడంతో మనస్తాపానికి గురైంది. బహిరంగంగా ఎవరో అనుమతి లేకుండా తాకితే దాన్ని ఎవరైనా ఆనందంగా స్వీకరిస్తారా? ఆ సమయంలో కొత్త చీర కావడంతో ట్యాగ్ ఉందేమోనని అనుకున్నాను. కానీ, ఆ తర్వాత ఏమీ లేదని తెలిసి కన్నీళ్లు ఆగలేదు. ఇదేందని నిలదీసేలోగానే పవన్ సింగ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఈ ఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని, అందుకే భోజ్‌పురి సినిమా ఇండస్ట్రీని పూర్తిగా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఎవరి అనుమతి లేకుండా వారిని తాకడం ఎప్పటికీ సమంజసం కాదని.. ఇకపై తాను కుటుంబంతో కలిసి హర్యానాలోనే జీవిస్తానని చెప్పుకొచ్చింది. పలువురు అభిమానులు ఆమెకు మద్దతు ప్రకటించారు.






## ఉస్తాద్ భగత్ సింగ్ నుండి అదిరిపోయే పోస్టర్..

## ఇక జాతర మొదలు

మొన్నటి వరకు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను కమిటైన ప్రాజెక్ట్‌లకి బ్రేక్ వేశాడు. ఇటీవల ఒక్కొక్కటి పూర్తి చేస్తూ దూసుకుపోతున్నాడు. హరిహర వీరమల్లు చిత్రం కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ మూవీ అభిమానులని కూడా ఏ మాత్రం అలరించలేకపోయింది. ఇక ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ ప్రాజెక్ట్ ప్రకటించినా అది అభిమానులకే కాదు, టాలీవుడ్ మొత్తానికి ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న విషయంలో సందేహం లేదు. ఇప్పుడు అదే స్థాయిలో హైప్ తెచ్చుకుంటున్న సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ఈ కాంబో మళ్లీ కలిసి వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను ఒక పండుగలా భావిస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఫ్యాన్స్ ముందుగానే పండుగను స్టార్ట్ చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్లడ్ డొనేషన్లు, సోషల్ సర్వీస్ కార్యక్రమాలు మొదలైపోయాయి. ఈ వేడుకలో మేకర్స్ కూడా భాగమవుతూ, ఒకటి తర్వాత ఒకటి సర్ప్రైజ్ గిఫ్ట్స్ ఇస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రీ-లుక్ పోస్టర్ ఈ జోష్‌కు మరింత బలాన్నిచ్చింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక సాంగ్ షూట్ లుక్‌లో కనిపించగా, ఆయన వింటేజ్ మాస్ స్టైల్, ఎనర్జీ ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది.

ఈ లుక్‌లోని కాస్ట్యూమ్, పవన్ బాడీ లాంగ్వేజ్ అంతా అభిమానుల్లో ఫుల్ జోష్ కలిగిస్తుంది. సోమవారం సాయంత్రం 4:45 గంటలకు మేకర్స్ "ఫుల్ మీల్స్" అంటూ హైప్ క్రియేట్ చేయడం చూస్తుంటే, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ కావడం ఖాయం అంటున్నారు. హరీష్ శంకర్ %-% పవన్ కలయిక అంటేనే ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. "గబ్బర్ సింగ్"లో ఆయన పవన్ మాస్ ఇమేజ్‌ని ఎలా వాడుకున్నారో అందరికీ గుర్తే. ఇప్పుడు మళ్లీ అదే డైరెక్టర్ చేతిలో పవన్ పడడంతో ఈ సినిమా ఫుల్ మాస్ ఎంటర్టైనర్గా వస్తుందన్న ఆశలు పెరిగిపోయాయి. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, ఆర్ట్ డైరెక్షన్, యాక్షన్ సీక్వెన్సుల విషయంలో మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. పవన్ కళ్యాణ్ స్టామినాకు తగ్గ రీతిలో గ్రాండ్ విజువల్స్ చూపించేందుకు అన్ని విభాగాలూ జాగ్రత్తలు తీసుకుంటున్నాయట. "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమా పవన్ అభిమానుల కోసం ఒక ఫుల్ మాస్ ఫెస్టివల్‌గా మారుతోంది.

# దుబాయ్ బిజినెస్‌మెన్ ప్రేమలో ఈ యంగ్ బ్యూటీ!

టాలీవుడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ రీసెంట్‌గా తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్‌తో రిలేషన్‌లో ఉన్నానని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ ప్రకటనా అనంతరం సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే నివేదా తాజాగా తన ప్రేమాయణంకి సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం దుబాయ్‌లో నిర్వహించిన ఓ రేసింగ్ ఈవెంట్‌లో రజిత్‌ను మొదటిసారి కలిశాను. మొదట మేము మంచి స్నేహితులుగా ప్రారంభించాము. ఆపై సమయం గడుస్తూ అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గర కావడంతో ప్రేమలో పడిపోయాము. మా రిలేషన్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. ఇండస్ట్రీలో కూడా ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ విషయాన్ని బయటపెట్టడంతో నా మేనేజర్ కూడా షాక్ అయ్యాడు అని చెప్పింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మేం ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నాం. పెళ్లి జనవరిలో ప్లాన్ చేస్తున్నాం. తుది తేదీ ఇంకా ఫిక్స్ కాలేదు కానీ, పెళ్లి పనులు మొదలుపెట్టేశాం. మా ఇరు కుటుంబాలు ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాయి. మేము సింపుల్‌గా, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య పెళ్లిని జరుపుకుంటాం అని నివేదా వివరించింది. మధురైలో జన్మించి పెరిగిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. అనంతరం 'చిత్రలహరి', 'బ్రోచేవారేవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'పాగల్', 'విరాటపర్వం', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాల్లో నటించింది. సినిమాల పరంగా టాలెంట్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త ప్రాజెక్టులు లేనట్లు తెలుస్తోంది. కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లోనూ ఆమె ప్రత్యేక ఆసక్తి కలిగి ఉంది. ఇకపై ఆమె వ్యక్తిగత జీవితం కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. పెళ్లి తర్వాత నివేదా సినిమాలు చేస్తుందా లేదా అనేది చూడాలి.






## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' మూవీ ట్రైలర్ రిలీజ్

వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ దర్శకత్వం వహించగా బలగం జగదీష్ నిర్మించారు. థ్రిల్లర్ కథతో తీసిన ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌గా నాకు పేరుంది. సినిమాతో పాటు నా పాత్ర కూడా బాగా వచ్చిందని మూవీ టీం చెప్పడంతో చాలా సంతోషం అనిపించింది. తప్పకుండా మా అంచనాలని 'కానిస్టేబుల్' నిలబెడుతుందని అనుకుంటున్నానని వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. మా అందరి కెరీర్ మలుపుతిప్పే చిత్రం ఇది అవుతుంది. వరుణ్ సందేశ్‌కి కూడా కమ్ బ్యాక్ ఇస్తుందని దర్శకుడు ఆర్యన్ సుభాన్ అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,